

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,2 మే 2025

8 పేజీలు


## శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములు

- కార్మిక సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పార్థసారథి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తోందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తోందని, రాష్ట్ర మంత్రి కొలుసుపార్థసారథి పేర్కొన్నారు. ఆలు పెరగకుండా శ్రమిస్తున్న కార్మికులందరికీ మేడే' సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానంవారి అభ్యున్నతికి తప్పకుండా దోహద పడుతుందని చెప్పారు. దేశాభివృద్ధికి పారిశ్రామిక అభివృద్ధికి కార్మికులు మూల స్తంభాలుఅని మంత్రి పేర్కొన్నారు.కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల శ్రమవల్లే సమస్తసంపదలు సమకూరు తాయని చెప్పారు.వారికి శుభం చేకూరాలని మనసారాఆకాంక్షిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి, తెలుగుదేశం యువ నాయకులు కొలుసు నితిన్ క్రిష్ణ తెలిపారు.



## నేడు అమరావతి సభకు వెళ్లేందుకు అద్భుత ప్రజా స్పందన

- గోదావరి జిల్లాల నుంచే లక్ష మంది
- మంత్రి నిమ్మల వెల్లడి

**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** ప్రధాని మోదీ ఈ నెల 2వ తేదీ పాల్గొంటున్న అమరావతి పునర్నిర్మాణ సభకు ఒక్క ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచే 50వేల మంది వరకు పాల్గొనబోతున్నారని, ఉభయ గోదావరి జిల్లాల నుంచి 1లక్షమంది వరకు వెళ్లేందుకు ఉత్సాహం చూపుతున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం ఆయన కార్యాలయం వద్ద ముఖ్యకూటమి నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం దిశ దశ మార్చే ఈ చారిత్రక సభకు హాజరయ్యేందుకు కూటమిలోని టాడిపి, జనసేన, భాజపా పార్టీల సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేసామన్నారు. ప్రధాని సభకు తరలి వెళ్లేందుకు ప్రజా స్పందన అద్భుతంగా ఉందన్నారు. జగన్ విధ్వంసం తర్వాత రాష్ట్రానికి రేపటి రోజు పునర్జన్మ లాంటిదన్నారు. అన్ని రంగాలు అస్తవ్యస్తమై కొన ఊపిరితో కునారిల్లుతున్న రాష్ట్రానికి కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఊపిరి లూదారు.గాడి తప్పిన ప్రగతిని పట్టాలెక్కించారు. దానికి కేంద్ర ప్రభుత్వం తరపున ప్రధాని మోదీ ఆర్థిక వెన్నుదన్నుగా నిలిచారని మంత్రి రామానాయుడు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం నుంచి 25 బస్సులు,120 కార్లలో 5వేల మందికి

- తరువాయి 2లో..

## ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రత్యేక అధికారి ఆమ్రపాలి, ఎమ్మెల్యే చింతమనేని, కలెక్టర్ వెట్రిసెల్వి





**పెదపాడు,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అందిస్తు ఎన్.టి.ఆర్.భరోసా పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఆమ్రపాలి పేర్కొన్నారు.గురువారం పెదపాడు మండలం వట్లూరులో ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వితో కలిసి గ్రామంలో పర్యటించి లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. పింఛనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను,కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధి గ్రస్థులకు ప్రభుత్వం పింఛన్లను పెద్దమొత్తంలో పెంచి అండగా నిలిచిందని లబ్దిదారులకు ప్రత్యేక అధికారి వివరించారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మే మాసపు ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు అందించే క్రమంలో జిల్లాలో ఉన్న 2,59,685 మంది పింఛను దారులకు ప్రభుత్వం రూ.112.98 కోట్లు విడుదల చేసిందన్నారు. గురువారం

- తరువాయి 2లో..





## కుదిరిన సమన్వయం

- కలిసిన ఎమ్మెల్యే బొలిశెట్టి,వలవల
- టిడిపి,జనసేన పెద్దల జోక్యంతో సమసిన వివాదం

**తాడేపల్లిగూడెం/విజయవాడ,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెంలో కూటమి నాయకుల మధ్య గత కొంతకాలంగా సమన్వయం లోపించిందని గుర్తించిన పార్టీ ముఖ్య నేతలు విజయవాడలో గురువారం తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ సమన్వయ కమిటీ భేటీ అయింది. బుధవారం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బాహాటంగా సంచలన వ్యాఖ్యలు చేయడంతో ఒక్కసారిగా రెండు పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, జనసేన నేత, శాసనసభ్యులు బొలిశెట్టి

- తరువాయి 2లో..



## నేడు అమరావతి పనుల ప్రారంభానికి వచ్చే వాహనాల దారి మళ్లింపు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా,పశ్చిమ గోదావరి జిల్లాల నుండి వచ్చే వాహనదారులుదారి మళ్లింపును గమనించాలని గుంటూరుజిల్లాపోలీసు యంత్రాంగం కోరింది. రూట్ నంబర్-1 రహదారిలో గొల్లపూడి గ్రామంనుండి పశ్చిమబైపాస్ నవ యుగ బ్రిడ్జి మీదుగా వెంకటపాలెం గ్రామము వద్ద సర్వీస్ రోడ్డులోకి వచ్చి అప్పుడు నుండి మందడం ఆర్అండ్‌బి

- తరువాయి 2లో..

## సామాజిక పెన్షన్లు సద్వినియోగం చేసుకోవాలి





- ఆరోగ్యంగా, ఆర్థికంగా బలపడాలి

**అత్తిలి,మేజర్‌న్యూస్ :** మే నెల మొదటి రోజు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత కింద వృద్ధాప్య, ఒంటరి మహిళల, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, మానసిక దివ్యాంగులు, తదితరులకు పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమం గురువారం అత్తిలి మండలం అత్తిలి యానాదుల పుంతలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. యానాదుల పుంతలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛనుదారుల గృహాల వద్దకు నేరుగా వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పింఛన్ల

- తరువాయి 2లో..

# ఏలూరు 5వ డివిజన్లో పెన్షన్లు పంపిణీ చేసిన 'దాసరి'



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ నిరంతరం ప్రజాక్షేత్రంలో వందలాది మందిని కలిసి వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రతి కుటుంబానికి బడేటి మాకు అండ అనే భరోసాన్ని కల్పిస్తున్న ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ఆదేశం మేరకు స్థానిక 5వ డివిజన్లో సచివాలయ సిబ్బంది,నాయకులతో కలిసిరిక్షాకాలనీ,నాగేంద్ర కాలనీ, తోటకూర దెబ్బ 130,131, 175 బూత్ల పరధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు.ఉదయం8 గంటలకు 90శాతం పంపిణీ చేసిన అనంతరం దాసరి మాట్లాడుతూ డయాలసిస్ పేషెంట్లకు, 10వేలు ౦లు వికలాంగులకు 6వేలు వృద్ధులకు 4వేలు రూపాయలు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నేటికీ 14 నెలలు పూర్తి చేసుకోవటంజరిగిందన్నారు.ప్రతికుటుంబంలో చంద్రబాబు నాయుడు ఒక పెద్ద కుమారునిగా వారి అభినందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరసా రాంబాబు ,పెదకంశెట్టి దాలరాజు, కంపా విటల్ , మావూరి గంగాధర్ రావు, మనెం కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్. భరోసా పించన్లు సద్వినియోగం చేసుకోవాలి

**మొదటిపేజి తరువాయి**

మధ్యాహ్నం నాటికే 2,21,148 మంది పించనుదారులకు రూ.95.99 కోట్లు(85శాతం) పంపిణీ చేయడం జరిగిందన్నా రు. పింఛన్ల పంపిణీకి 5,292 మంది సిబ్బంది ఉదయం 7 గంటల నుంచే పింఛన్ల పంపిణీ చేపట్టారన్నారు. మే 1వ తేదీన పింఛన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి మే 2వ తేదీ శుక్రవారం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్.టి.ఆర్. హయాంలో రూ.35తో మొదలైన పింఛన్లు ఈనాడు 4 వేల రూపాయలకు చేరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న రూ.4వేల పింఛన్‌లో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు హయాం లో రూ.2,840కు పెరిగిందని గుర్తుచేశారు. వీరి వెంట డిఆర్డిఏ పిడి.డా.ఆర్. విజయరాజు,ఎఎంసి చైర్మన్ గారపాటి రామసీత, తహశీల్దారు కృష్ణజ్యోతి, యంపిడివో అమీల్ జమ, స్థానిక నాయకులు కొమ్మన లక్ష్మణమోహన్, తదితరులు ఉన్నారు.

# రబ్బరు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి





### – రాష్ట్ర గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి నాయక్

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో రబ్బరు పెంచే గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్ ఆదేశించారు. మారేడుమిల్లి మండలం పూజారి పాకలు గ్రామంలో గురువారం రబ్బరు రైతుల సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలలో 2,500 ఎకరాలలో రబ్బరు ప్లాంటేషన్ వేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. మారేడుమిల్లి మండలంలో నేషనల్ రబ్బరు ప్రాజెక్టు ఏర్పాటు చేయుటకు ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని రబ్బరు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ మండలంలో ఎన్ని ఎకరాలలో రబ్బరు ప్లాంటేషన్ వేసింది ఎంతమంది రైతులున్నది ఒక సంవత్సరానికి ఒక ఎకరానికి రబ్బరు సీట్లు వలన ఎంత ఆదాయం వస్తుంది ఆయన ఆరా తీశారు. మారేడుమిల్లి మండలంలో రబ్బరు నర్సరీ ఏర్పాటు చేయాలని, రబ్బర్ మొక్కలు గిరిజన రైతులకు సరఫరా చేయాలని, అదేవిధంగా రబ్బర్ ప్రాసెస్ యూనిట్లు ఏర్పాటు చేయాలని జానకి రామారెడ్డి, కమలాకర్ గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శికి తెలియ జేయగా రబ్బరు మొక్కలు, రబ్బర్ ప్రాసెస్ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈప్రాంతంలో రబ్బర్ ప్లాంటేషన్ వేసుకొనుటకు ఎంతమంది రైతులు సిద్ధంగా ఉన్నది ఆరాతీశారు. ముందుగా ప్రభుత్వం ఎంపిక చేసిన గ్రామాలలో 800ఎకరాలలో రబ్బరు ప్లాంటేషన్ వేయుటకు ఒక ప్రత్యేక అధికారిని, అదేవిధంగా ఇద్దరు హార్టికల్చర్ అసిస్టెంట్లను నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం జాబు కార్డు ఆధారంగా ఒక్కొక్క రైతు ముందుగా ఒకటిన్నరఎకరాలలో రబ్బరు ప్లాంటేషన్ వేయించాల న్నారు. 2,500 ఎకరాలలో మూడు సంవత్సరాలలో రబ్బరు ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. అనంతరం రబ్బర్ ప్రాసెస్ యూనిట్, రబ్బర్ పాలు ఏ విధంగా తీస్తారు కార్యదర్శి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత కుమారి.పిహెచ్ఓ చిట్టిబాబు, గిరిజన సంక్షేమశాఖ ఇఇ.ఐ. శ్రీనివాసరావు, డిఇ చైతన్య, ఎంపీడీవోలు శ్రీనివాస్ విశ్వనాథ్, సుండం శ్రీనివాసరావుదొర,ఉపాధిహామీపథకం ఏపీవోస్వామిరైతులు పాల్గొన్నారు.

**ఏజెన్సీలో జీడిపప్పు ప్రాసెస్‌కు సహకారం..**రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో వందన్ వికాస కేంద్రాలు ద్వారా కొనుగోలు చేసిన జీడిపిక్కలు ప్రాసెసింగ్ కొరకు కావలసిన పరికరాలు ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పందిరి మామిడిలో కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలో ఉన్న జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్‌ను, అదేవిధంగా ఇర్లపల్లి గ్రామంలో జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్లను గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వందన వికాస కేంద్రాలు అభివృద్ధి చేయుటకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలన్నారు. వందన వికాస కేంద్రాలకు సంబంధించిన సభ్యులకు జీడిపిక్కల ప్రాసెసింగ్‌పై అవగాహన కల్పించాలన్నారు. మూడు నెలలు, ఆరు నెలలకు ఒకసారి జీడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్ల వలన ఎంత ఆదాయం వస్తుంది రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. బాయిలర్లకు, జీడి పిక్కల ప్రాసెసింగ్ షెడ్లు, పరికరాలు కొనుగోలు చేయుటకు ఎంత ఖర్చు అవుతున్నది ఆయన ఆరా తీశారు. ఈ సంవత్సరం ప్రస్తుతం ఎన్ని మెట్రిక్ టన్నుల జీడిపిక్కలు కొనుగోలు చేసింది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో 62 వందన వికాస కేంద్రాలకు 11 క్లస్టర్లుగా ఏర్పాటుచేసి జీడి పిక్కల ప్రాసెసింగ్ చేసిన సభ్యులకు వచ్చిన ఆదాయంలో రోజువారి వేతనాలు ఇచ్చే విధంగా పనిచేయాలని ఆయన అన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ఐటీడీఏ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

### నేడు అమరావతి సభకు వెళ్లేందుకు

# అద్భుత ప్రజా స్పందన

**మొదటిపేజి తరువాయి**

పైగాతరలివెళ్తున్నారని, వీరికిఏటువంటి ఇబ్బందులు కలక్కుండా కూటమి నాయకులు బాధ్యతతీసుకోవాలనిమంత్రి రామానాయుడు తెలిపారు.పార్టీలతో సంబంధం లేకుండా ప్రధాని సభకు రావాలని ఉత్సాహపడుతున్న అందర్నీ కలుపుకుని తీసుకురావాలన్నారు. పాలకొల్లు ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి ఏమిటంటే ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలలోనూ, నిధులు తెచ్చి అభివృద్ధి పరచు కోవడంలోనూ మనమే ముందుంటున్నాం. కృతజ్ఞతలు చెప్పడానికి వెళ్లే ప్రజా సంఖ్యలోనూ పాలకొల్లు ఫస్ట్ ఉండాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు పాలకొల్లు పట్టణటిడిపిఅధ్యక్షులు జీవీ మీసాల రామచంద్రరావు వల్లభ శ్రీనివాస్ జనసేన నాయకులు భానునరసయ్య తులా రామ లింగేశ్వర సిరగం సురేంద్ర కొమ్ముల దినేష్ బిజెపి నాయకులు ఉన్నమట్ల కపర్తి జక్కంపూడి కుమార్ పాల్గొన్నారు.

# కుదిరిన సమన్వయం

**మొదటిపేజి తరువాయి**

శ్రీనివాస్‌లను సమన్వయ కమిటీ పిలిపించి చర్చలు జరిపింది. రానున్న కాలంలోఏవిధమైన సమస్యలు రాకుండా సమన్వయంతో పనిచేసుకుంటూ ముందుకు పోవాలని ముఖ్య నాయకులు సూచించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికిని గత కొద్ది రోజులుగా వేరువేరు కార్యాచరణ కార్యక్రమాలతో అభివృద్ధికి బాటలు వేస్తూ, ముందుకు వెళుతున్న ముఖ్య నాయకులు ఇద్దరు ఒకటిగా కలిసి తాడేపల్లిగూడెంను అభివృద్ధి పథంలో నడిపిస్తారని ప్రజల ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ భేటీకి జనసేన పార్టీ శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కళ్యాణంశివ శ్రీనివాసరావు, చక్రవర్తి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. భేటీ అనంతరం తాడేపల్లిగూడెం నుంచి పలువురు తెలుగుదేశం నాయకులు,జనసేన పార్టీ నాయకులు వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, బయ్యనపు ముఖేష్ నాయకులు సమన్వయ కమిటీని కలిసి అభినందనలు తెలియజేశారు.

## నేడు అమరావతి పనుల ప్రారంభానికి వచ్చే వాహనాల దారి మళ్లింపు

**మొదటిపేజి తరువాయి**

రోడ్డుగుండా ఎన్7జంక్షన్(మందడం పెట్రోల్‌బంక్ సమీపంలో) ద్వారా కుడివైపుకు తిరిగా లని పేర్కొన్నారు.పార్కింగ్ నంబర్ –06 నందు పార్కింగ్ చేయా లని సూచించారు.

# సామాజిక పెన్షన్లు సద్వినియోగం చేసుకోవాలి

**మొదటిపేజి తరువాయి**

లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్ల సొమ్ము సక్రమంగా అందుతుందా, ఏ సమయానికి పింఛన్లు ఇస్తున్నారు, పింఛన్లు మీ గృహం వద్దనే ఇస్తున్నారా, పింఛన్ల పంపిణీ చేసే సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారా? అంటూ లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూసామాజిక భద్రత కింద రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాలో వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మే నెలకు 25 రకాల పింఛన్లకు సంబంధించి 2,25,231 మంది పింఛన్దారులకు రూ.96.66 కోట్లు పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు.

ఈసందర్భంలో కాలనీవాసులకు ప్లాస్టిక్ వినియోగంపై అనర్థాలను తెలియజేస్తూ, జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు.

తొలుత అత్తిలి మండలం మంచిలిలో జిల్లా కలెక్టర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఎంపీడీవో పి.శామ్యూల్, డిఎల్‌డిఓ ప్రభాకర్, ఈఓపిఆర్డి ఎం.శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ యు.వెంకటేశ్వర్లు, ఏపీఓ ఎం.బాబ్జి, సెక్రటరీ జి.భాస్కరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్, హౌసింగ్ ఎఇ ఎస్.కే.యం షా, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ అవసరాలకు తగినట్టుగా వరి రకాలు ఎంపిక చేసుకోవాలి





**పెనుమంత్ర,మేజర్ న్యూస్ :** ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మార్టేరులో జరిగిన గోదావరి మండల పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశానికి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుండి విడుదల చేయబడిన వరి రకాలు ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది శాతం భారతదేశంలో ముప్పై మూడు శాతం విస్తీర్ణంలో సాగుచేస్తున్నారని, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన స్వర్ణ రకం ఈ పరిశోధనా స్థానం నుండి విడుదలకావడం ఎంతో గర్వకారణమని తెలిపారు. మన ప్రాంతంలో తుఫానులు, అకాల వర్షాల కారణంగా రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు కనుక, వీటిని తట్టుకునే రకాలను ఎక్కువ విస్తీర్ణంలో రైతులు సాగుచేసేలా ప్రోత్సహించాలని కోరారు. పి.ఆర్ 126 రకానికి ప్రత్యమ్నాయ రకాలైన యం.టి.యు 1290, యం.టి.యు 1293, యం.టి.యు 1273 రకాల ప్రదర్శనా క్షేత్రాల రూపంలో సాగుచేసి,రైతుల అభిప్రాయాలను తెలియజేయాలని వ్యవసాయ అధికారు లను ఆదేశించారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిశోధనా సంచాలకులు డా.పి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ గోదావరి మండలంలోని ఐదు జిల్లాలలో (తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లా) వరి ప్రధాన ఆహార ధాన్యపు పంట అని అన్నారు.

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం విస్తరణ సంచాలకులు డా. జి.శివనారా యణ మాట్లాడుతూ జిల్లాలలోని వివధ వ్యవసాయ పరిస్తితులలో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి, వాటికి తగినట్లుగా విస్తరణ ప్రణాళికను రూపొందించాలని కోరారు.ఈ సమావేశంలో పరిశోధనా సహా సంచాల కులు డా.టి.శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారులు జెడ్.వెంకటేశ్వరావు, ఎస్.కె. భాషా, మాధవరావు, హరి, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# ముదినేపల్లిలో ఎగిరిన అరుణ పతాకం





**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** కార్మిక దినోత్సవాన్ని ముదినేపల్లి మండలంలో అరుణ పతాకానీ ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. ముదినేపల్లి గురజ రోడ్ సెంటర్లో ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆటో వర్కర్స్ , అంగనవాడి కార్యకర్తలు , వంటఏజెన్సీలు , కార్పెంటర్ , తాపీపనిరులు , చేతివృత్తులు , మోటర్ మెకానికులు వివిధ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ హక్కులకు భంగం కలగకుండా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనివ్వాలని కోరారు. పలువురు కార్మికులు తమ డిమాండ్ల ఏజెండాతో ముందుకు వెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.

# పట్టణంలో రథోత్సవం



**నరసాపురం, మేజర్ న్యూస్ :** శ్రీ ఆదికేశవ ఎంబర్ మన్నారు స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు, తిరు నక్షత్ర ఉత్సవాలలో భాగంగా గురువారం రథోత్సవం జరిగింది. రథోత్సవంపై శ్రీ భగవత్ రామానుజ స్వామివారిని భక్తుల మధ్య ఊరేగింపు నిర్వహించారు. రామానుజుల వారిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. పట్టణ వీధుల్లో రథోత్సవం లో భక్తులు జై రామానుజ జై జై రామానుజ నామస్మరణలతో మారు మోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పుప్పాల వెంకటకృష్ణ రావు, పుప్పల ఆదినారాయణ, కార్య నిర్వహణ అధికారి ఆర్ వి వి ఎస్ రామచంద్ర కుమార్, స్థానచార్యులు కే వెంకటాచార్యులు, ప్రధాన అర్చకులు రామ్మోహనాచార్యులు, శేషు, కృష్ణ,మోహన్, జగన్నాథం ఆచార్యులు, అర్చకులు సిబ్బంది టీ వెంకటేశ్వరరావు, వంట స్వామి రామానుజాచార్య తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయ కమిటీలు నియామకం

**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** మండలాల వారీగా పార్టీ కమిటీల నియామకం కొరకు సమన్వయ కమిటీలను నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఆదేశాల మేరకు మండలాలు వారీగా కమిటీలను ఏర్పాటు చేశారు.

ద్వారకాతిరుమల మండలం సమన్వయ కమిటీ సభ్యులుగా దేవరపల్లి వీరాస్వామి చౌదరి, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, పోలిన శ్రీను వాస్, యేపూరి దాలయ్య, మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి) ఎన్నికల సమన్వయ కమిటీ వారు ఆయా గ్రామాల నాయకులతోను, కార్యకర్తలను సంప్రదింపులు మరియు సమావేశాలు జరిపి గ్రామ కమిటీలు నియమకం చేస్తారు అని ప్రకటనలో తెలిపారు.

# నేడు పోణంగి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు మండలం మాదేపల్లి సెక్షన్ పరిధిలో 33/11 కెవి పోణంగి సబ్ స్టేషన్ ఉన్న 11 కెవి పోణంగి ఫీడెర్ పరిధిలోగల పోణంగి గ్రామం,రోడ్, ఏరియా లైన్లో గల చెట్లు కొమ్మలు తొలగించడం జరుగుతుంది. అందువలన శుక్రవారం ఉదయం 7గం.ల నుండి మధ్యాహ్న 12.30గం.లవరకు పైన పేర్కొన్న పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆపరేషన్ కె.ఎం.అంబేద్కర్ తెలిపారు. కనుక వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# అసంఘటిత కార్మికులకు న్యాయ సేవాధికార సంస్థ చే అవగాహన




**నర్సాపురం,మేజర్న్యూస్ :** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా నరసాపురం మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్.టి. ఆర్ కాలనీ లో ఉన్న గృహ నిర్మాణ పనివారల సంఘం భవనం నందు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు స్థానిక సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు ముఖ్య అధితిగా పాల్గొని అందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరూ వారికి సంభంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, నల్సా రూపొందించిన అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయసేవలు పథకంపై అవగాహన కల్పించారు. కార్మికుల ఉచిత న్యాయ సహాయాన్ని పొందే హక్కు న్యాయ సేవాదీకార చట్టం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. యాదగిరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి.హెచ్.బాలాజీ, లీగల్ సర్వీసెస్ నామినేట్ సభ్యులు సి . హెచ్ దానయ్య నాయుడు, వై.డి ఫణికర్, భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి, ట్రెజరర్, లేబర్ ఆఫీసర్ కె.బి.ఆర్ శర్మ, కోర్టు లైజన్ అధికారి సూర్య భాస్కర్, పి.ఎల్.విలు ప్రభాకర్, రాంబాబు, భగవాన్, ప్రతిభ, తాపీ వర్కర్స్ పాల్గొన్నారు.

# కార్మికుల అభివృద్ధే దేశాభివృద్ధికి పునాది



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** కార్మికుల అభివృద్ధి గ్రామీణ అభివృద్ధికి పునాది అని సిఐటియు నాయకులు వ్యవసాయ కార్మికులు కట్ట భాస్కరరావు అన్నారు. మే డే సందర్భంగా గ్రామంలోని శ్రీ ద్వారకా శ్రీనివాస భవన్ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించి జెండాను ఎగురవేశారు.ఉపాధ్యాయల అధ్యక్షులు పరసా వెంకట్రావు మాట్లాడుతూ శ్రమజీవుల కష్టానికి గుర్తింపు తెచ్చిన రోజు మేడే అని కార్మికుల పోరాటానికి మేలుకొలుపు లాంటిదని ఆయన తెలిపారు.ఈ క్రమంలో కార్మికుల అధ్యక్షుడు బండారు శివాజీ, శ్రీనివాసరావు, ఆది కృష్ణ, దాసరి శ్రీనివాసరావు,నాగ ఫణింద్ర, సంఘ సభ్యులు పాల్గొన్నారు.అనంతరంఅందరూ మేడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



**లింగపాలెం,మేజర్న్యూస్ :** లింగపాలెంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పాలొన్నారు. ఆయనతోపాటు సచివాలయ సిబ్బంది,కూటమి నాయకులు లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీలో స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొని అర్హులకు పింఛన్లను అందజేశారు.స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ నిరంతరం ప్రజాసేవకే పనిచేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలోమండల ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేత్ర దానం చేయండి

## - ఇద్దరి జీవితాలుకు వెలుగులు ఇవ్వండి





**ఉండి,మేజర్ న్యూస్ :** సమాజలో దృష్టి లోపం ఉన్నవారికి మరణాంతరం మనం ఇచ్చే కళ్లు ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సత్తి బ్రహ్మారెడ్డి, ముదునూరి శివరామరాజు అన్నారు. గురువారం ఉండి మండలం ఆరేడులో ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆరేడు సర్పంచ్ బ్రహ్మానందం ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలిగొట్ల ఎంపీటీసీ రుద్రరాజు యువరాజు,క్లబ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గాదిరాజు రంగరాజు, సాగిరాజు అప్పలరాజు మాట్లాడుతూ " సర్వేంద్రియానం నయనం ప్రధానం" అన్నారని తెలిపారు. కార్యక్రమలో కలిగొట్ల సర్పంచ్ సత్య సూర్య నారాయణ,పి నరసింగరావు గాదిరాజు వెంకటేశ్వరరాజు, కలిదిండి సీతారామరాజు పెన్మెత్స రంగప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.రాజేశ్వరి రామకృష్ణ లయన్స్ ఐ హాస్పిటల్ నిడదవోలు వైద్య సేవలు అందించారు.అనూష, క్యాంపు నిర్వహికులు శ్రీనివాస్ వైద్య సేవలు అందించారు. మొత్తం 120 మంది చూపించుకోగా తొమ్మిది మందికి ఆపరేషన్, 20 మందికి కళ్ళ జోళ్ళు పడతాయని తెలిపారు.

# నరసాపురంలో కార్మికులచే పతాకాలు ఆవిష్కరణ




**నరసాపురం, మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా పట్టణంలో వివిధ కూడళ్లలో కార్మిక సంఘం సిఐటియు జండాలను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి ఎర్రజెండాలు చేత పట్టి మేడే వర్ధిల్లాలి, ఉద్యోగ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, నూతన లేబర్ కోడ్లను రద్దు చేయాలి, మే 20 జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని నినాదాలు చేశారు. శివాలయం సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయం సెంటర్ వద్ద జరిగిన సభలో సిఐటియు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు,మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, వామపక్ష మేధావి గాడి నెహ్రూలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాలు చట్టాలను అమలు చేయకుండా శ్రమజీవుల జీవితాలలో అభివృద్ధి ఏరకంగా జరుగుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగర్ పేరుతో అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజన ప్రజల హక్కులను కాలరాస్తూ వారి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టే విధంగా ఆ ప్రాంతంలో గిరిజన పక్షాన మాట్లాడే వ్యక్తులను సంస్థలను హింస మార్గంలో ఎన్ కౌంటర్ పేరుతో కూంబింగ్ నిర్వహించడం తగదన్నారు. వారితో చర్చలు జరిపి సమస్యను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగుల నాయకులు నల్లి తామస్,బజారు జట్టు నాయకులు కోరాడ బద్రి, పొన్నాడ మల్లేష్, సిఐటియు నాయకులు నోములకొండ, బూడిద జోగేశ్వర రావు,పొగాకు నారాయణరావు,కోడి లక్ష్మణ్, జి ఆజాద్, సందక దుర్గారావు, ఎండి ఆశ బేగం,బొక్క ఆదిలక్ష్మి,ఆకుల నీలిమ, సమతం దుర్గా,వంకాల సరోజిని, జయ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్‌లు

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పెనుమంట్ర ప్రాజెక్టు పరిధిలో గ్రామాల్లో మే 2 వ తేదీ నుంచి జూన్ 10 వ తేదీ వరకు కిశోర బాలికలకు ప్రతి మంగళవారం, శుక్రవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా విలేజ్ లెవెల్ కమిటీ సభ్యులచే కిశోరి వికాసం అనే ఈ కార్యక్రమం అన్ని గ్రామాల్లో సమ్మర్ క్యాంప్ లు ప్రారంభించడం నిర్వహించడం జరుగుతుందని సి డి పి ఓ ఏ.కృష్ణ కుమారి అన్నారు,విలేజ్ లెవెల్ కమిటీ లో మహిళా సంరక్షణా కార్యదర్శి, అంగన్వాడీ కార్యకర్త, విలేజ్ ఆర్గనైజర్, ఏ ఎన్ ఎం, ఆశ ఐదుగురు సభ్యులుగా ఉంటారు, మహిళా సంరక్షణా కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్ గా ఉంటారు, ఈ సమ్మర్ క్యాంప్స్ నందు విద్య ప్రాముఖ్యత సంపూర్ణ ఆరోగ్యం, ఋతు పరిశుభ్రత, పోషకాహారం, మానవ అక్రమ రవాణా,పోక్సో చట్టం,బాల్యవివాహాల నిషేధ చట్టం,ఆత్మరక్షణ,యోగా, జీవనోపాధి అవకాశాలు సైబర్, ఆన్ లైన్ భద్రత ఆర్థిక నిర్వహణ ఈ పై విషయాలపై కిశోర బాలికలకు(11 సంవత్సరాల నుండి 18సంవత్సరాల వరకు) అవగాహన కల్పించడం జరుగుతుంది అని అన్నారు.

## ఎందరో నాయకుల త్యాగఫలమే కార్మికుల దినోత్సవం



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** ఎందరో నాయకుల త్యాగఫలమే కార్మికుల దినోత్సవం అని సి.పి.ఐ నాయకులు కామన మునిస్వామి అన్నారు. గురువారం మండలంలోని కె. ఇల్లిందలపర్రు వాన్ బరి కెమికల్ ఫ్యాక్టరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్మికదినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎందరో మహానుభావులు కార్మికుల సమస్యలపై పోరాటం చేసారని వారి త్యాగఫలమే కార్మికులు జీవితాలకు వెలుగునిశ్చయని అయన అన్నారు. అనంతరం డిఓసి ఫ్యాక్టరి నుండి తణుకు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు,కార్యకర్త లు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకం



**కైకలూరు, మేజర్ న్యూస్,** కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరించి కార్మికుల పెద్ద పండుగగా జరుపుకున్నారు. అనంతరం కైకలూరు మెయిన్ రోడ్డు ప్రధాన వీధులు మీదిగా మాగంటి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మే డే కార్మికుల ప్రదర్శనలో వినూత్నంగా కార్మికులు ప్రజల సమస్య పట్ల ప్రదర్శనలో పాల్గొనడం చూసి, ప్రజలు వారిని విశ్లేషంగా తిలకించారు. గ్రామ సర్పంచ్ మేరీ నవరత్నకుమారి మాట్లాడుతూ కార్మికుల వర్గాలకు మేడే శుభాకాంక్షలు తెలుపుతూ సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకమన్నారు. కార్మిక, కర్షక శక్తి లేనిదే సమాజ నిర్మాణం ఉండదన్నారు. కూటమి ప్రభుత్వంలో శ్రామికుల సంక్షేమమే ధ్యేయంగా కార్మిక వర్గాలకు పెద్ద పీఠ వేసేలా కూటమి ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించడంతో పాటుగా, వారి అభ్యున్నతికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కోరుకొల్లు రోడ్డులో కార్మికులకు సంబంధించిన భవనాన్ని నాయకులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరు బోయిన శ్రీనివాసరావు (బిఎస్ఆర్) మాట్లాడుతూ కార్మిక సోదరులు అన్నదమ్ముల కలిసి సుఖ సంతోషాలతో ఉండాలనికోరారు. కార్మికుల పిల్లల చదువులకు ఫీజు విషయంలో గాని ఆర్థికంగా కానీ ఏ అవసరము వచ్చిన నేను మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## వేసవి శిక్షణా శిబిరాల నిర్వహణకు దాతల సేవలు అభినందనీయం



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** శాఖా గ్రంధాలయాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాలలో పాల్గొనే విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతల ముందుకు రావడం అభినందనీయమని శాఖా గ్రంధాలయ పాలకులు కె.శ్రీనివాస్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ప్రారంభమైన వేసవి శిక్షణా శిబిరాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంది. ఇదే క్రమంలో విశ్రాంత, ప్రస్తుత ఉపాధ్యాయులు తమ విలువైన కాలాన్ని విద్యార్థులకు ప్రత్యేకించి. వారికి వివిధ అంశాలలో అవగాహన కల్పిస్తున్నారు. శిక్షణ ఇస్తున్నారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయులు మండే సుధాకర్ వేసవిలో ఆరోగ్య పరిరక్షణ విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు, చెడ్డలవాటులకు దూరంగా ఉండటం, సెల్ వినియోగం, వేసవి సెలవులు సద్వినియోగ పరచుకోవటం, పుస్తక పఠనం ఇతర అంశాల గురించి వివరించారు. గ్రంథ పాలకులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ, వేసవి శిక్షణా తరగతులకు వచ్చే విద్యార్థులు వివిధ అంశాలు నేర్చుకోవడం,ఇతర విషయాలను పరిశీలించిన డ్రగ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు తమ సహచరులతో కలిసి తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులకు మజ్జిగ ,బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారని తెలిపారు.

## ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ పథకం సక్రమంగా అమలు చేయాలి




**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మేడే సందర్భంగా స్థానిక యుటిఎఫ్ భవన్ వద్ద యుటిఎఫ్ నాయకులు సీనియర్లతో కలిసి యుటఎఫ్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల జీతాల నుండి ఆరోగ్య సంరక్షణ పథకానికి ప్రతినెల సొమ్ము చెల్లిస్తున్నప్పటికీ ఉద్యోగుల ఆరోగ్య పథకం ద్వారా ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు సరైన వైద్యం లభించడం లేదని ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి ఉద్యోగుల కుటుంబాల ఆరోగ్య సంరక్షణ పథకాన్ని సంస్కరించి,ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు కూడా ఇందులోనే చేసే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎం రామకృష్ణ పరసా వెంకట్రావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గెడ్డం దేవానందరావు, యుటిఎఫ్ ద్వారకాతిరుమల మండల శాఖ ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు,కోశాధికారి కలకొండ చినబాబు,మండల కార్యదర్సులు తాడికొండ రాంబాబు,కాలి శ్రీనివాసరావు,కుమ్మరి రమేష్, ఎన్ రామాంజనేయులు ఇతర యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## వట్లూరు గురుకుల పాఠశాలలో శిక్షణా కార్యక్రమం



**పెదపాడు,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమం రెండవ దశ ప్రారంభమైంది. వట్లూరులో ఈ నెల ఒకటవ తారీఖు నుండి మూడవ తారీఖు వరకు మూడు రోజులు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంకు పశ్చిమగోదావరి,ఏలూరు, కృష్ణా,ఎనీఆర్ జిల్లాలలోని సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు హాజరవుతారు. నూతన పాఠ్య ప్రణాళికలు, బోధనా పద్ధతుల గురించి ఈ శిక్షణ కార్యక్రమంలో చర్చించడం జరుగుతుందని వట్లూరు కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ నుండి నందన్ కుమార్,ఐ.ప్రేమ లీలా కుమారి,డి.సి.ఓ ఉమా కుమారి, కళాశాల ప్రిన్సిపల్ దాసరిమేరీ ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహేష్ బాబు ఫాన్స్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు సింగం సుబ్బారావు, ఉపాధ్యక్షులు సింగం త్రిమూర్తులు,సింగం బ్రదర్స్ ఆధ్వర్యంలో స్థానిక రంగ మహల్ థియేటర్ వద్ద మహేష్ బాబు ఫ్యాన్స్ పట్టణ కార్యదర్శి పల్లి రాజేష్ నిర్వాహణలో వేసవికాలం నేపథ్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం మహేష్ బాబు టౌన్ ప్రెసిడెంట్ సింగం సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భ ంగా సింగం సుబ్బారావు మాట్లాడుతూ మహేష్ బాబు ఆదేశాల మేరకు ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడేటటు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్,శానం శివ, కృష్ణ, దుర్గారావు, రాజశేఖర్, వాసు, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రుణం తీర్చుకునే విధంగా కృషి

**– రూ.1.62 లక్షలతో శంకుస్థాపనలు చేసిన మంత్రి 'నిమ్మల'**



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** రైతు బిడ్డగా, రైతుల కష్టం తెలిసిన వ్యక్తిగా రైతుల రుణం తీర్చుకునే విధంగా పనిచేస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. మన రైతు – మన రామానాయుడు కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు మండలంలో

పూలపల్లి గ్రామంలో 9.67 లక్షలతో ఆర్.ఆర్.రైస్ మిల్ దగ్గరలో జిన్నూరు చానెల్ త్రవ్వ పనులు, 22.20 లక్షలతో చింత పర్రు – బగేశ్వరం సరిహద్దులో జిన్నూరు చానెల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు,69.30 లక్షలతో లంకల కోడేరు – భగ్గేశ్వరం గ్రామ సత్యనారాయణ పురంలో జిన్నూరు చానెల్ పేరలాల్ చానల్ పై గ్రావెల్ రహదారి ర్మాణ పనులకు,61 లక్షలతో భగ్గేశ్వరం గ్రామంలో భగ్గేశ్వరం మేజర్ డ్రైన్ పై బాక్స్ ఇన్‌లెట్స్ నిర్మాణ పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి శంఖుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఆ గ్రామాల్లో మంత్రి రామానాయుడుకు రైతులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మహిళలు హారతిలిచ్చి దీవించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా రైతులకు కష్టం ఉండకూడదనే ఉద్దేశంతో శ్రమించి పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం దిశగా పనిచేస్తుందని, మంత్రి రామానాయుడు రైతు పక్షపాతిగా రైతులకు మేలు జరిగే పనులు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సర్పంచ్ చొప్పల రజిని, కోడి విజయ భాస్కర్, పాముల రజిని కుమార్, ఎర్రంశెట్టి పద్మారావు, పులకండం వీర రాఘవులు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఇంటి శ్రీరాములు, వెగేసిన శ్రీహరి రాజు,ఉనికల నాగేశ్వరరావు, గోనేడ వెంకట రామకృష్ణ, గబ్బిడి నరసింహారాజు,తదితరులు పాల్గొన్నారు,

## జై భీమ్ ఆర్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** స్థానిక రుస్తుంబాధ బల్లకట్టు వంతెన వద్ద జై భీమ్ ఆర్మీ ఫౌండేషన్ అధ్యక్షులు పిల్లి నవరత్నం అధ్వర్యంలో చలివేంద్రంను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లి నవరత్నం మాట్లాడుతూ ఇటువంటి సేవ కార్యక్రమాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిసంవత్సరం నిర్వహించడం జరుగుతుంది అని,ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులకు దళిత నాయకు లకు జై భీమ్ ఆర్మీ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ యాదగిరి, ఎంపీపీ మైలబత్తుల సోనీ, దళిత నాయకులు ప్రముఖ న్యాయవాది ఇంజేటి జాన్ కెనడి,చిలకపాటి జోసెఫ్,జై భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు న్యాయవాది సోడా దాసి శ్రీధర్, న్యాయవాది కొల్లి మాణిక్యాలరావు, నల్లి జయ వరప్రసాద్ రావు, కౌన్సిలర్ జిల్లెల్ల దిలీప్, మైలబత్తుల శ్రీను,డక్కు మల్ల హెన్లీ, జై భీమ్ ఆర్మీ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు దళిత నాయకులు నేతల రమేష్,న్యాయవాది గోరింకల వినోద్ కుమార్, దాసరి రాజు,వర్ధనపు సుధాకర్, వర్ధనపు వెంకట్ (టింకు),మిసరపు వెంకట్,బండారు రమేష్‌బాబు, పాలపర్తినాని, పాలపర్తి రమేష్,వర్ధనపు అశోక్, మిసరపు సుభకర్, బండారు పెద్దిరాజు,ఎడ్ల రాజబాబు, వర్ధనపు నరేష్, బండారు సన్నీ, మిసరపు నాగబాబు, వర్ధనపు మహేష్, కొల్లాబత్తుల రాజేష్, కసేధనరాజ్, జౌదుల సురేష్, మిసరపు నిఖిల్, వర్ధనపు జాన్, వర్ధనపు శరత్, మీసరపు రాజేంద్ర, తిరుపతి దేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ



**కైకలూరు, మేజర్ న్యూస్,** కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ కైకలూరులో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు తుపాకుల సోమాచారి ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా సోమాచారి మాట్లాడుతూ పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రమూక భారీమూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు. ఈ దాడికి బాధ్యులైన వారిపై అలసత్యం చేయకుండా ప్రధాని మోడీ కఠిన చర్యలు తీసుకోవాలని, తద్వారా ఇలాంటి చేష్టలకు పాల్పడితే భారత్ ఎంత మాత్రం ఉపేక్షించేది లేదని గట్టి సందేశాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకోబోయే చర్యలకు తమ నుంచి వంద శాతం మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి బీసీ నేతల పాలాభిషేకం



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వనమాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలనుండి మేము చేస్తున్న పోరాటాలకి కేంద్ర ప్రభుత్వం స్పందించి మా పోరాటం న్యాయభద్ధమైనది గా భావించి జనగణనతో పాటు సమగ్ర కుల గణన చేసేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కెబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే మా మా బీసీల సమస్యలు అర్ధం చేసుకుని మోడీ సారధ్యములో కెబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, మా బిసిలా సంపూర్ణ మద్దత్తు భారతీయ జనతాపార్టీకి ఉంటుందని, మిగిలిన న్యాయభద్ధమైన డిమాండ్స్ కూడ కేంద్రం లోని భారతీయ జనతా పార్టీ మోడీ ప్రభుత్వంలో సాధించగలమనే ఆశభావాన్ని శ్రీనివాస్ వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు సందక రామకృష్ణ,నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వాక వరలక్ష్మి,నియోజకవర్గం యువజన అధ్యక్షులు మోకాశంకర్, జిల్లా ప్రధానకార్యదర్శి దొంగ మురళి, నియోజకవర్గం ప్రధానకార్యదర్శి కోరాడ పాపారావు, పట్టణ యువజన అధ్యక్షులు కొల్లటి సాంబ మూర్తి రాజు, అద్దంకి భాస్కర్, రాజులపూడి సుధీర్ కుమార్, కోలా కనకరాజు, కట్టుంగ నరేష్, పట్నాల రమేష్, మన్నెం గోవిందరాజు, వరద రామలింగేశ్వర రావు, కోలా శ్రీనివాస్, కొమ్ము వెంకట్రావు, గొర్ల దుర్గా ప్రసాద్, కోపనతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 9న విజయవాడలో భారత దళిత సేన జాతీయ సమావేశం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** భారత దళిత సేన జాతీయ కార్యవర్గ సమావేశాలు మే నెల 9వ తేదీ విజయవాడ అంబేద్కర్ భవన్లో జరుగుతాయని బిడీఎస్ జాతీయ అధ్యక్షులు డా.ఈ.బి. స్వామి, కార్యదర్శి డా.అలుగు ఆనంద శేఖర్ తెలిపారు. స్థానిక ప్రియదర్శిని కళాశాలలో భారత దళిత సేన జాతీయ కార్యవర్గ సమావేశాల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు ఈ.బి.స్వామి మీడియాతో మాట్లాడుతూ జాతీయ కార్యవర్గ సమావేశాలకు ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశాల్లో దేశంలో దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించనున్నారు. ఇటీవల పహల్గంలో ఉగ్రదాడిని సమావేశం తీవ్రంగా ఖండించింది. వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీడీఎస్ యువజనుల విభాగం శాఖ అధ్యక్షులు గూడపాటి వెంకటేశ ్వరరావు, కాటం ప్రసాద్, బాతుల వేణు,పొడేటి సత్య నారాయణ,ఎం.రమ్య, జోడాల గిరిబాబు,బోడా వెంకటేశ్వరరావు, గంజి మరియమ్మ, రాజు,రవి, జ్యోతి,కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**– మేడే వేడుకల్లో సిపిఐ పట్టణ కార్యదర్శి నాగేశ్వరరావు**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకులకు వ్యతిరేకంగా పోరాడాలని మేడే స్ఫూర్తితో బలమయిన ఉద్యమాలు నిర్మించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని గురువారం పట్టణంలోని ప్రాంతాల్లో సిపిఐ అధ్వర్యంలో ఎర్ర జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాలకు పాలకులు మంగళం పాడేస్తున్నారని, కనీసం యూనియన్ పెట్టుకునే హక్కు కాలరాశారని ఆయన ధ్వజమెత్తారు. పెట్టుబడి దారి దోపిడీకి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ప్రపంచ కార్మిక వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చింది మేడే అని ఆయన గుర్తు చేశారు. సమాన పనికి సమాన వేతనం అందడంలేదని, ఇఎస్ఐ, పిఎఫ్, కార్మికులకు అమలు కావడంలేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వడ్డాది మేరీ, నాగరాజు నాగలక్ష్మి, నిమ్మకాయల కుమార్, అల్లం రాము, పెంట దుర్గ, నడిమింటి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘటితం కవాలి



**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు గేట్ సెంటర్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఏరియా కమిటీ గౌరవఅధ్యక్షులు బోడపాటి నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, ఏరియా కమిటీ గౌరవ సలహాదారు మద్దూరి సత్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంఘం ను పునరుద్ధరించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారాన్ని కై భవన నిర్మాణ కార్మికులందరూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునః ప్రారంభం కొరకు కార్మికులంతా ఏకతాటిపై వచ్చి పోరాటం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోడే సాయి బాలాజీ, సైద్ అక్బర్ బాషా, పిల్లంగోల కృష్ణ, పర్ణసతీష్, సందాక కొండ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి ఆధ్వర్యంలో వినూత్నంగా కార్మికుల ప్రదర్శన




**ఏలూరు,మేజర్‌స్యూస్ :** 139వ మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా ఏలూరు నగరంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు వినూత్నంగా భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ఏలూరు గడియార స్తంభం సెంటర్ దగ్గర జట్లు లాగుడు బండ్ల కార్మికులు ఆ సంఘం ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీగా కార్మికులు 1టౌన్ మెయిన్ మార్కెట్ ప్రధాన వీధుల మీదుగా బిర్లా భవన్ సెంటర్ కన్నయ్య పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో కార్మికులు దేశాన్ని పట్టిపీడిస్తున్న ఉగ్రవాదాన్ని అరికట్టాలని కోరుతూ ఒక కార్మికుడు ఉగ్రవాది వేషధారణలో తుపాకీతో ప్రజల్ని కాలుస్తున్నట్లు కలియతిరిగారు. దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న అధిక ధరలను అరికట్టాలని ఒక మహిళా కార్మికురాలు, కార్మికుడు గ్యాస్ సిలిండర్ ఆకృతిని, తన భుజంపై మోస్తూ ఈ ధరల భారం మోయలేక పోతున్నామని ప్రదర్శన ముందు భాగంగా నడవసాగారు. మరో ఇద్దరు కార్మికులు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రదర్శిస్తూ మేడే ప్రదర్శన ముందు బాగాన ఆకర్షణగా నిలుచున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ డాంగే ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర్రావు జిల్లా నాయకులు పి కిషోర్ జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం అధ్యక్షులు పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ1886 లో అమెరికా చికాగో నగరంలో జరిగిన మహత్తర పోరాటమే మేడేకు నాంది పలికిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ. అప్పలరాజు,నాయకులు బిజగన్నాథరావు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్, పోలా భాస్కర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు క్రాంతి కుమార్,జట్లు లాకగుడు బండ్ల కార్మిక సంఘం కార్యదర్శి వంగల పూడి గంగరాజు, కోశాధికారి పెచ్చెట్టి శ్రీను, కమిటీ నాయకులు ఎస్ సోమేశ్వరరావు, గొర్రిల అప్పారావు, పెచ్చెట్టి నూకరాజు, కరణం సురేష్, కంటపురెడ్డి భాస్కరరావు, ఎస్ బాపూజీ, ఘంటసాల దురాప్రసాద్, సుందరపు శ్రీను, యాదగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏసుప్రభు తిరు హృదయ మహోత్సవం

**– పాల్గొన్న పీఠాధిపతి జయరావు, ఎమ్మెల్యే చింతమనేని**



పెదపాడు, మేజర్ న్యూస్: ఏసుప్రభు తిరు హృదయపూర్వక మహోత్సవాల్లో దివ్య పూజ బలి అర్పించడం సంతోషంగా ఉందని ఆర్.సి.యం ఏలూరు పీఠాధిపతి డాక్టర్ పొలిమేర జయ రావు అన్నారు గురువారం పెదపాడు ఆర్.సి.యం చర్చిలో ఫాదర్ పి మిల్క్ యార్ అధ్యక్షతన సమిష్టి దివ్య పూజ వలి జరిగింది. ఉత్సవాలకు విచ్చేసిన పీఠాధిపతి జయ రావుకు పెదపాడు ఆర్.సి.యం సంఘ పెద్దలు కమిటీ సభ్యులు యూత్ సభ్యులు, సిస్టర్లు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో భారీ ఊరేగింపు ఫాదర్ పి మిల్క్‌యర్ సంఘ పెద్దలు సంఘస్తులు ఆధ్వర్యంలో యేసు తిరు హృదయ స్వరూపంతో అన్ని పురవీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఉత్సవాల్లో పాల్గొని ఫాదర్ మిల్క్ యర్ సంఘస్తులు సంఘ పెద్దలు యువత కు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వయంగా అన్నదానంలో పాల్గొని వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు పీఠం అధిపతి డాక్టర్ జయరావును ఘనంగా సన్మానించారు జ్ఞాపికను అందజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు సద్వినియోగం చేసుకోవాలి




**– విద్యలో రాణించాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి ,ఎమ్మెల్యే ఆరిమిల్లి**

**అత్తిలి,మేజర్ స్యూస్ :** గురువారం అత్తిలి మండలం బల్లిపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత బల్లిపాడు పీఎం శ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పిఎం శ్రీనిధులు రూ. 15.58 లక్షల వ్యయంతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్‌ను, రూ.5 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన వాలీబాల్, షటిల్, కబాడీ,లాంగ్ జంప్ కోర్టులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు కల్పించే దిశగాప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నదన్నారు. ప్రభుత్వపాఠశాలలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మంచి భవిష్యత్తును పొందాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైనఉపాధ్యాయులుఉంటారనేది గుర్తించుకోవాలన్నారు. విద్యార్థులలో పోషక విలువలు తగ్గకుండా ఉండేలా మంచి మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫామ్,ఆర్వోవాటర్, తదితర ఏర్పాట్లను కూడా చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆట స్థలాన్ని ప్రారంభించిన అనంతరం సరదాగా కొంత సమయం కలెక్టర్, శాసనసభ్యులు రెండు టీములుగా ఏర్పడివాలీబాల్‌ను ఆడి ఉత్సాహ పరిచారు. అనంతరం వేణుగోపాలస్వామిదేవస్థానందగ్గరలో చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగను జిల్లాకలెక్టర్, శాసనసభ్యులు స్వయంగా అందజేశారు. తదుపరి ఎన్‌ఆర్‌జిఎస్ నిధులు రూ. 1.85 లక్షల వ్యయంతో నిర్మించిన మినీ గోకులం షెడ్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి, రైతును కొన్ని విషయాలు తెలుసుకున్నారు.

అక్కడే ఉన్న నాటు కోడి పిల్లల హేచరీస్‌ను సందర్శించి,పిల్లలు తయారీ, పెంపకం తదితర విషయాలపై యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమాలలో సమగ్రశిక్ష ఏపీసి శ్యాంసుందర్, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, హెడ్మాస్టర్ బాలసుబ్రమణ్యం, ఈవోపీఆర్డి ఎం శ్రీనివాస్, డిఎల్‌డివో ప్రభాకర్, ఎంపీడీవో పీ. శామ్యూల్, స్థానిక ప్రజా ప్రతినిధులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా పెన్షన్లు మంజూరు : ఎమ్మెల్యే బడేటి చంటి




**ఏలూరు,మేజర్ న్యూస్:** అర్హతే ప్రామాణికంగా పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. పేదప్రజల ఆర్థిక భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. ఏలూరు 34వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం గురువారం పండుగ వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి. భర్త చనిపోయిన మహిళలకు మంజూరైన పెన్షన్ సొమ్ములను వారికి అందించి వారిలో భరోసా నింపారు. అలాగే వృద్ధులు, వికలాంగులకు కూడా పెన్షన్ సొమ్ములను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాధినేతలు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తూ వస్తున్నారన్నారు. దీంతో ప్రతీనెలా ఒకటో తేదీనే అర్హుల ఇళ్ళకే సామాజిక పెన్షన్ల సొమ్ములు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇదే బాధ్యతతో ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో అందరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. మేమూ మా రాజధాని నిర్మాణంలో భాగస్వాములమయ్యామని గర్వంగా చెప్పుకునే రీతిలో కూటమి ప్రభుత్వాధినేతలు పాటుపడుతున్నారని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## పలు జిల్లాల నుండి అమరావతి వెళ్లే ప్రజలకు వసతి సదుపాయలు




**ఏలూరు,మేజర్ స్యూస్ :** ఈ నెల 2వ తేదీ శుక్రవారం రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాలలో పాల్గొనేందుకు శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు మన్యం, జిల్లా, విజయనగరం, తదితర జిల్లాల నుండి గురువారం రాత్రికి ఏలూరుకు విచ్చేస్తున్న ప్రజలు, ప్రజాప్రతినిధులకు అవసరమైన భోజన, వసతి సదుపాయాలకు ఎటువంటి లోటులేకుండా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. గురువారం ఏలూరులోని అమీనాపేటలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, పెదపాడు మండలం వట్లూరులోని బాలయోగి గురుకుల బాలికల పాఠశాల,ఏలూరులోని పలు పాఠశాలలు, వసతి గృహాలను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులతో కలిసి పరిశీలించారు. సుదూర ప్రాంతాల నుండి అమరావతి వెళ్లే ప్రజలు,ప్రజాప్రతినిధులను ముందురోజు ఏలూరులో రాత్రిబస అనంతరం,శుక్రవారం ఉదయమే అమరావతికి బయలుదేరి వెళతారని,వారికి గురువారం వసతి,భోజన సదుపాయాల తోపాటు, శుక్రవారం ఉదయం అల్పాహారం అందించి పంపడం జరుగుతుందన్నారు. వారు బస చేసే ప్రదేశాలలో ఫ్యాన్లు, త్రాగునీరు, టాయిలెట్ల సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఈఓ వెంకటలక్ష్మమ్మ , జిల్లా మైనారిటీస్ సంక్షేమాదికారి కృపావరం, సెట్వెల్ మేనేజర్ ప్రభాకర్, ఏలూరు అర్బన్, రూరల్, పెదపాడు,తహసీల్దార్లు శేషగిరి, శ్రీనివాస్, ఏ.కృష్ణజ్యోతి, ప్రభృతులు పాల్గొన్నారు.

# కార్మికుల పండుగ మేడే







**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో 139వ మేడే ఘనంగా నిర్వహించారు. అరుంధతిపేట,పాలతూము సెంటర్, పాత బస్టాండ్, రామకృష్ణాపురం, మినీ బైపాస్ రోడ్డు, కండ్రిక గూడెం, రాణి నగర్, కొత్తపేట, కుమ్మరి రేవు తదితర ప్రాంతాల్లో సిపిఐ పార్టీ జెండాలను ఆవిష్కరించుకుని ఆర్.ఆర్. పేటలోని జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్ వద్దకు చేరుకున్న అనంతరం పార్టీ పతాకాన్ని రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు దేగాప్రభాకర్ ఆవిష్కరించారు.అనంతరం దేగా ప్రభాకర్ మాట్లాడుతూ భిన్న సంస్కృతులకు మతాలకు పండుగలు ఉన్నట్లే ప్రపంచంలోని యావత్తు కార్మిక వర్గానికి గొప్ప పండుగ మేడే అని తెలిపారు. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ భారతదేశంలోని కార్మిక లోకం దశాబ్దాల తరబడి పోరాడి 44 చట్టాలు సాధించుకుంటే బిజెపి ప్రభుత్వం వాటిని నాలుగు కోడ్లుగా మార్చి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందని విమర్శించారు.రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలోని కార్మిక వర్గం 1926 నుండి 2014 వరకు కష్టపడి 44 చట్టాలు సాధించుకుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2014లో అధికారం చేపట్టిన నాటి నుంచి కార్మిక చట్టాలను తొలగించడానికి ప్రయత్నం చేస్తూ వాటిని నాలుగు కోడ్లుగా మార్చి 12 గంటలు,18 గంటలు పని విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేసిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, ఏరియా కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ, ఎం.ఏ.హకీమ్,16వ డివిజన్ కార్యదర్శి కొల్లూరి సుధారాణి,28వ డివిజన్ కార్యదర్శి గొర్లి స్వాతి, ఉప్పులూరి లక్ష్మి,భవాని ఎర్ర వెంకటేశ్వరరావు, కనకం జగన్మోహన్రావు, బాజీ, రసూల్, జుజ్జువరపు సురేంద్ర, మంద క్రాంతి కుమార్, బేతా శంకర్,అరుణ తార నాగేశ్వరరావు, పూజ్య లక్ష్మి అరుణ, రవీంద్రనాథ్ ఠాగూర్, చంద్రశేఖర్ ఆజాద్,తదితరులు పాల్గొన్నారు.

## పెదవేగిలో ఘనంగా జరిగిన మేడే వేడుకలు



**పెదవేగి,మేజర్న్యూస్:**139వ మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలోపెదవేగి మండలంలో గురువారం విజయరాయి పెదవేగి మార్కెటు యార్డ్‌వద్ద జెండా ఆవిష్కరణలు జరిగాయి .అనంతరం దుర్గారావు సభకు అధ్యక్షత వహించారు.జిల్లా నాయకులుగా ఏ శ్యామల రాణి, పి.ప్రసాదులు మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగాకార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని తీసుకొచ్చారని ఈ సందర్భంగా నే కార్మికుల పోరాటంతో రక్తంలో తడిసిన ఎర్రగుడ్డ కార్మికుల ఎర్ర జెండాగా మారిందన్నారుఈ సందర్భంగా 8 గంటల పని దినం కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులు డప్పులతో పాటలు గీతాలాపన చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉద్యోగులు, పంచాయతీ కార్మికులు బిల్డింగ్ కార్మికులు ,అంగన్వాడీ వర్కర్లు ,ఆశా వర్కర్లు ,మార్కెట్ యార్డ్ కార్మికుల నాయకులు పాల్గొని మాట్లాడారు.ఎస్ శ్రావణి, దానమ్మ, రొక్క రొక్కల భిక్షువులు, డక్కుపాటి జాను, కోటేశ్వరరావు, నాగమణి. బై గాని రమేష్ టి ఆంజనేయులు టి కృష్ణవేణి మౌనిక గంగరాజు సుబ్బారావు ఆలపాటి రంగారావు బి సుబ్బారావు దుర్గారావు కాంతారావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేశుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



**ఏలూరు,మేజర్న్యూస్ :** విఘ్నాధిపతి గణేశుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగాఉండాలని ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. ఏలూరు పవర్‌పేటలో వేంచేసియున్న శ్రీ విజయ గణపతి ఆలయాన్ని గురువారం ఆయన సందర్శించారు.

విఘ్నేశ్వరునికి భక్తిపూర్వకంగా నమస్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే చంటికి ఆశీస్సులుఅందజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రామికుల ఐక్యత వర్ధిల్లాలి






**– కార్మిక హమాలి వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ అప్పల నాయుడు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక మార్కెట్ యార్డ్ లోని ఐఎఫ్టియు కార్యాలయం వద్ద, ఏలూరు వన్ టౌన్ మార్కెట్ సెంటర్ లోనూ, మెయిన్ బజార్ కన్నయ్య పార్క్ వద్ద,హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు,రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో 139వ అంతర్జాతీయ శ్రామిక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ కార్మికుల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని, వారి పనికి తగిన గుర్తింపు రావాలని ఆకాంక్షించారు. కార్మికుల శ్రమ అంతులేనిది, వారి కష్టం వెలకట్టలేనిది, ఆత్మవిశ్వాసంతో కష్టపడి పనిచేసే ప్రతి కార్మికుడికి, శ్రామికుడికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే కాకుండా,పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మొత్తం సమాజాన్ని విముక్తి చేయడం కోసం పునరంకితం అవ్వాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రవ ంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు, హమాలీ వర్కర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజుల లంకలో తప్పిన ప్రమాదం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలం లోని రాజులలంక గ్రామంలో గురువారం మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. స్థానికులు వివరాల ప్రకారం ఉండి నుండి మర్రితిప్ప వైపు గడ్డి లారీతో వెళ్తుండగా రాజులలంక గ్రామం వచ్చేసరికి గడ్డికి విద్యుత్ వైర్ల తగలంతో వ్యాన్ లో ఉన్న గడ్డి అంటుకుంది. గ్రామస్తులు గమనించి లారీని ఆపించి,గడ్డి మోపులను దింపి మంటలను అదుపుసి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు 'పల్లా'తో జెడ్‌పి చైర్ పర్సన్ దంపతుల భేటీ



**మంగళగిరి,మేజర్ న్యూస్ :** మంగళగిరి తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిపై పల్లా శ్రీనివాస్ ఆరా తీయగా జడ్పీ ఛైర్పర్సన్ మాట్లాడుతూ జిల్లాలోని అందరి కూటమి నాయకుల సహాయ సహకారాలతో జిల్లాను అభివృద్ధిపదంలో ముందు నడిపిస్తున్నామని తెలిపారు.

## ఆశ్రమ హాస్పిటల్‌లోని మానసిక ఆరోగ్య కేంద్రం సందర్శన





**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ఆశ్రమ హాస్పిటల్‌లోని మానసిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న మానసిక ఆరోగ్య కేంద్రాల సందర్శించి వాటి స్థితిగతులు,సౌకర్యాలు,రోగులకు అందుతున్న సౌకర్యాలు పైన ఇదిగా రిపోర్టు పంపవలసిన ఉందని అందులో భాగంగా ఈ మానసిక ఆరోగ్య కేంద్రం సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఈ ఆరోగ్య కేంద్రం పరిశుభ్రంగా ఉందని, అలాగే రోగులకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందిస్తున్నారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు తెలియజేశారు.ఆశ్రమ హాస్పిటల్‌సీఈవోహనుమంతరావు,వైద్యాధికారులు, పాల్గొన్నారు.

# పాలకొల్లులో పెద్ద కూలీని నేనే

**– మేడే వేడుకల్లో కార్మికులతో కలిసి**

**రిక్షా తొక్కిన మంత్రి 'నిమ్మల'**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఒక్కసారిగా రిక్షాకార్మికునిగా మారిపోయారు. పాలకొల్లులో వందలాదిమంది రిక్షాకార్మికులతో కలిసి రిక్షాతొక్కారు. మండుటెండలో నాలుగు కిలోమీటర్లు ఎటువంటి అలసట లేకుండా తొక్కారు. మేడే సందర్భంగా గురువారం రిక్షా కార్మికులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానికగాంధీ బొమ్మల సెంటర్ నుంచి పెద్ద గోపురం సెంటర్, పాత పోలీస్ స్టేషన్ సెంటర్, కారుమూరు వారి వీధి, ఎన్టీఆర్ కళాక్షేత్రం, ఆర్టీసీ బస్టాండ్ రోడ్, లాకు దిగువ, రైల్వే గేట్ సెంటర్ మీదుగా మంత్రి కార్యాలయం వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న కార్మికులందరికీ టీ షర్టు, రెండు టవల్స్‌ను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్య ంలో మంత్రి రామానాయుడు అందజేశారు. అందరికీ పలావ్ ఏర్పాటు చేశారు. ప్రతి కార్మికుడికి మంత్రి రామానాయుడు శుభాకాంక్షలు తెలి పారు. ఆయన మాట్లాడుతూ పాలకొల్లులో పెద్దకూలి నేనే అన్నారు. గత 15 సంవత్సరాలుగా మేడే రోజున కార్మికులతో కలిసి వేడుకల్లో పాల్గొన డం సంతృప్తి ఆనందాన్ని ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మికులు కర్షకులకు అండగా అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పట్టణంలో పలు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లోనూ మంత్రి రామానాయుడు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి ధనాని ప్రకాష్ మండాది అవినాష్ వల్లభు శ్రీనివాస్ పొట్నూరి శ్రీనివాస్ జగ్రత్ రాంబాబు బిరుదుపేట సోమశేఖర్ మల్లంపల్లి పకీర్ బాబు వట్టం గణేష్ జనసేన నాయకులు భాను నరసయ్య తులా రామలింగే శ్వరరావు శీలగం సురేంద్ర కొమ్మల దినేష్ పెనిశెట్టి శ్రీనివాస్ బుట్ట లక్ష్మీనారాయణ విన్నకోట గోపి బిజెపి నాయకులు ఎర్రం శెట్టి పద్మారావు కపర్తి జక్కంపూడి కుమార్ కొల్లికొండ కుమార్ రియా విన్నకోట గణేష్ మండల రాంప్రసాద్ వరద శేషు మధ్య సన్యాసినాయుడు నడిపెల్లి రామాంజనేయులు గాదే చిన్న వెంకన్న వీర కిరణ్ కుమార్ ముత్తాబత్తుల దొరబాబు మేడిశెట్టి కేశవ అన్న భక్తుల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం





**– మంత్రి కొలుసు పార్థసారధి**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు మండలం కాట్రేని పాడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సూర్యదేవర నరసింహారావు, పి, సుబ్బారావు కుటుంబ సభ్యులను గురువారం రాత్రి పరామర్శించిన రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఇటీవల మరణించినకుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులను పేరు పేరున పరామర్శించిన మంత్రి పార్టీ నుండి సహాయ,సహకారంఅందిస్తానని భరోసాఇచ్చినమంత్రి పార్థసారధి, కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు తెలుసుకొని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి అన్నారు, కుటుంబ సభ్యులు పార్టీ కి మంత్రికి తమ కృతజ్ఞతను తెలియజేసారు, గత 20 సంవత్సరాల నుండి ఇరు కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేసారని, గొప్ప క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు అని, తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతీ కార్యక్రమంలో క్రమం తప్పకుండా పాల్గొని ఎనలేని సేవ చేసారని మంత్రి అన్నారు,ఇరు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో తనవంతు సేవ చేసారని అలాంటి కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉంటానని మంత్రి అన్నారు, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమం,ఆర్థిక అభివృద్ధికి,పలు వ్యక్తిగత పథకాలు అందేలా నా వంతు సహయ, సహకారాలు అందిస్తానని,మంత్రి అన్నారు. కుటుంబ సభ్యులు మంత్రికి తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు,ఆర్, బాలకృష్ణ, ఎ, సతీష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 139 సంవత్సరాల పోరాటం - కార్మికులకు 44 చట్టాలు




**– వాడవాడల మేడే ఉత్సవాలు**

**: సిపిఎం జిల్లా కార్యదర్శి 'చింతకాయల'**

**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** పెంటపాడు మండలం ప్రజాసంఘాల కార్యాలయాల వద్ద సిఐటియు జెండాని సిపిఎం పార్టీ జిల్లా సెక్రటరీ సభ్యులు చింతకాయల బాబురావు జెండా ఆవిష్కరించి ర్యాలీని ప్రారంభించారు. గాంధీ బొమ్మ సెంటర్లో సిపిఎం పార్టీ జెండాని చిర్ల పుల్లారెడ్డి ఎస్బిఐ బ్యాంకు వద్ద దూలం ప్రసాద్, సిరపవరపు రంగారావు అలంపురం గ్రామంలో లంక అప్పారావు యానాలపల్లి గ్రామంలో మరపట్ల దానయ్య పరిమళ్ళ గ్రామంలో పి పెద్దిరాజు దర్శిపరు గ్రామంలో జే శ్రీనివాస్ ముదునూరు గ్రామంలో వడ్డీ సత్యనారాయణ రాచర్ల గ్రామంలో పనసయ్య రాచూరు గ్రామంలో తదితర ప్రాంతాలలో నివాస ప్రాంతాల్లోనే పని ప్రదేశాల్లోనూ జెండా ఆవిష్కరణ జరిపారని తదనంతరం సదరు కార్యాలయం నుండి వందలాది మందితో ర్యాలీ నిర్వహించి ఎస్ టి వి ఎన్ స్కూల్లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకి మండల అధ్యక్షులు దూలం ప్రసాద్ అధ్యక్షత వహించారు. చింతకాయల బాబురావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సిరపవరపు రంగారావు తదితరులు మాట్లాడుతూ చికాగో నగరంలో 8గంటల పని దినం కోసం ఆనాడు పోరాట స్ఫూర్తితో మేడే ఏర్పడిందని ఈ 139 సంవత్సరాల నుండి అనేక పోరాటాల ఉద్యమాల ఫలితంగా కార్మికులు 44 కార్మిక చట్టాలను ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారని వారు తెలిపారు ఇప్పుడు ఉన్న పాలకవర్గాలు 2014లో బిజెపి నాయకత్వాన్న అధికారంలోకి వచ్చి ఈ దేశంలో కార్మికులు సాధించుకున్న కార్మికుల చట్టాలను గాని ఎనిమిది గంటల పని దినాలు కానీ రద్దు చేయడం దారుణం అన్నారు.

ఈ కార్యక్రమంలో చిర్ల పుల్లారెడ్డి, బంకూరు నాగేశ్వరరావు, శ్యామల కుమారి, అనురాధ, జయంతి,కే అచ్చమ్మ ,వి సన్యాసిరావు, యుటిఎఫ్ నాయకులు రామకృష్ణ, బర్ల బాలాజీ దత్తి రాము జి రవి పెనగంటి దుర్గా గంట కోటి సలూమూరి సత్యనారాయణ బుల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర అధ్యాపకునికి జీవీఎల్‌ఎస్ మూర్తికి డాక్టర్ రేట్



**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జీవీఎల్ఎస్ మూర్తి డాక్టరేట్ పొందినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ తెలిపారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన గైట్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందినట్లు డాక్టర్ రాంప్రసాద్ నాయక్, అంజన్ కుమార్ పర్యవేక్షణలో ఈడాక్టరేట్ పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో చైర్మన్ కెవి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాధ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి,వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్, తది తరులు అభినందించారు. గైట్ యూనివర్సిటీ రిజిస్ట్రర్ ఎన్‌వి జగన్నాథం, విసిఎస్‌విఎల్ శర్మ మూర్తిని అభినందిస్తూ సందేశం పంపించారు.

## వాడవాడలా ఘనంగా మేడే ఉత్సవాలు



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవంను పురస్కరించుకుని యలమంచిలి మండలంలో గురువారం వాడవాడలా మేడేను ఘనంగా నిర్వహించారు. చించినాడ అమర వీరుల స్థూపం వద్ద సేనియర్ సి.పీ.ఎం నేత కేతా సూర్యారావు ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు సాధించుకున్నఎ నిమిది గంటలపని దినాన్ని రూపుమాపేందుకు నేటి పాలకులు ప్రయత్నించడం దారుణమన్నారు. మండల కార్యదర్శి కానే టి బాలరాజు మాట్లడుతూ మే డే ఉద్దేశ్యాన్ని వివారించారు. ఇంకా దొడ్డిపట్ల, ఏనుగువాని లంక, ఇలప కుర్రు,యలమంచిలి, కంబోట్ల పాలెం, కలగంపూడి, బాడవ,మే డపాడు,క కట్టు పాలెం, చింత దిబ్బ, గుంపర్రు తదితర గ్రామాల్లో కార్మిక , ఉద్యోగులు, ర్యాలీలు. ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోబి. జార్జి, సి.ఐటి.యు.నాయకులు దేవ సుధాకర్, యు.టీ.ఎఫ్ నాయకుడు పి. క్రాంతి కుమార్,యూత్ నాయకులు టి.స్టాలిన్,టి.శివాజీ,ఎం అహరోను, ఎంఇజ్రాయెల్,ఐద్వా నాయకులు సరిపల్లిఎజయప్రభ, కె.శ్రీవర్ధిని,ఎం సుబ్బారావు, పి.జర్జీ బాబు,గొల్ల ఏడు కొండల శ్రీనివాస్,జి నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్‌లు ప్రారంభించిన విప్ నాయకర్,కొత్తపల్లి



**నరసాపురం, మేజర్ న్యూస్** పట్టణంలోని పలు వార్డుల్లో పాత కాలనీ, కొత్త కాలనీ, హౌసింగ్ బోర్డ్, కోర్టు ప్రాంతాలలో నూతన విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లను ప్రభుత్వం విప్ బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా నిరవధికంగా అందించేందుకు ఈ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. అనంతరం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు మేడే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్మికుల హక్కులు, సేవలు అమూల్యమైనవని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రికాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు,కోటిపల్లి సురేష్,వలవల నాని,ఆకన చంద్రశేఖర్,గంట కృష్ణ,వాతాడి కనకరాజు,గుబ్బల మారాజు, నిప్పులేటి తారక రామారావు, కౌన్సిలర్లు తోట అరుణ, కొప్పాడ కృష్ణవేణి,బొమ్మిడి సూర్యకుమారి,భారతి సురేష్ వట్టిప్రోలు సతీష్ నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.